**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్. రవి కుమార్**

**సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు.501/2016**

–

**తీర్పు:**

వెకేషన్ సివిల్ జడ్జి కమ్–IV అదనపు జిల్లా న్యాయాధిపతి, కాకినాడ, ఓ.ఎస్.నెంబరు.5/2016లోని ఐ.ఎ.నెంబరు.52/2016లో 30-05-2016.లో ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు వేయబడినది.

2. శాశ్వత ఇంజక్షన్ కొరకు, వేయబడిన, పైన పేర్కొన్న ఓ.ఎస్.నెంబరు. 5/2016లోని ప్రతివాదులు, ప్రస్తుత అప్పీలుదారులు. వాది, అనగా ప్రస్తుత ప్రతివాది, దావా ఆస్తిని ఆమె 2009 సంవత్సరపు, రిజిస్టరు చేయబడిన దాన పట్టా ద్వారా తన కుమారుల నుండి పొందినట్లు మరియు వాది దావా ఆస్థిలో అరటి తోట పెంచినట్లు మరియు ప్రతివాదులు ఆస్థి తమ స్వాధీనంలో ఉన్నట్లుగా అబద్ధపు ఆరోపణలతో ప్రతివాదులు షరతులు ప్రకారం ఒప్పందంపు అమలును కోరుతూ దావా వేసినట్లు గాను మరియు 03-05-2016న వాది స్వాధీనమును భంగపర్చు ప్రయత్నం చేసినట్లు, మరియు ఆమె, తన తోట పనివాని సాయంతో వాది దానిని నిరోధించినట్లు మరియు ఆ ఆధారముపై, తాత్కాలిక నిరోధ ఉత్తర్వు కొరకు ఐ.ఎ.నెం.52/2016ను దాఖలు చేసినట్లు, వాదన చేసెను.

3. వాది యొక్క ప్రమాణ పత్రములోని బలంగా పేర్కొన్న అంశములను వివాదపర్చుచూ, ప్రస్తుత అప్పీలుదారుడు ప్రతి ప్రమాణ పత్రమును దాఖలు చేసెను

మరియు 09-06-1997 గల క్రయ దస్తావేజును వాది యొక్క భర్త పిల్లలతో పాటుగా అమలు పర్చినట్లు, అటు తర్వాత, స్వాధీనత చేసుకోవడానికి గురించిన ఆమోదాలు కల్గియున్నట్లు, మరియు వారు క్రయ పత్రమును అమలు చేయుటలో విఫలంకాగా, వారు కాకినాడ,VI అదనపు జిల్లా న్యాయాధికారి సమక్షంలో, ఓ.ఎస్.నెం. 82/2016లో షరతుల ప్రకారం అమలు కొరకు దావా వేసినారనియు, మరియు, క్రయ దస్తావేజు రీత్యా వారు ఆస్తి స్వాధీనంలో ఉన్నారనియు వాదించెను.

4. ఇరు కక్షిదారుల ప్రతివాదములను పరిగణంచిన మీదట, విచారణ కోర్టు, వాది యొక్క స్వాధీనము మరియు అనుభవములో జోక్యము చేసుకొనవలదని అప్పీలుదారులను నిరోధించుచూ నిషేధ ఉత్తర్వును, ఇచ్చెను.

5. ప్రతివాదన పత్రములో తీసుకున్న అభ్యంతరములను గాని, ప్రతివాదుల పక్షమున వేసిన సాక్ష్య పత్రములను గాని, ఉత్తర్యులో విచారణ కోర్టు ఎటువంటి చర్చ చేయలేదని, అప్పీలుదారుల న్యాయవాది నివేదించెను. వారు 1997 లో దానిని కొనుగులు చేసినప్పటికీ, అప్పీలుదారులు, ఉత్తర్వు జారీచేసి తేదీ వరకు అప్పీలు దారులు రెగ్యులర్ క్రయ పత్రమును తీసుకొనలేదను ఒకే ఒక్క ఆధారముపై, క్రింది కోర్టు అతి రహస్యమైన ఉత్తర్వు ద్వారా ఇంజక్షన్ ఇచ్చెనని, నివేదించబడినది.ఎటువంటి చర్చ చేయకుండా గానే, ఎక్స్ఎస్.పి-1 నుండి పి-24ల ఆధారంగా, ప్రధమ దృష్టి రీత్యా కేసు మరియు అనుకూలత యొక్క సమతుల్యములు వాది వైపు ఉన్నట్లుగా నివేదికను విచారణ నమోదు చేసినదని ఆయన నివేదించెను. ఉత్తర్వును రద్దు చేయుటకు మరియు తాజా పరిగణ కొరకు వెనకు త్రిప్పి

పంపుటకు తగిన కేసు అని ఆయన నివేదించెను.

6. మరొక ప్రక్క, సాక్ష్య పత్రములను ప్రవేశ పెట్టుట ద్వారా, వాది ఆమె యొక్క స్వాధీనతను నిరూపించుకోనెనని మరియు ప్రతివాదుల వైపు ఈ సాక్ష్య పత్రములను ఖండించుటకు సంపూర్ణ సాక్ష్యము లేదనియు, ప్రతివాది- వాది యొక్క న్యాయవాది నివేదించెను.

ఏ కారణం చేతనైనా వ్యాజ్యమును వెనుకకు పంపుతున్నట్లయితే, ఇరు పార్టీలకు యధాస్థితిని కొనసాగించాలను ఆదేశించుట ద్వారా చేయవలెను, కానట్లయితే స్వాధీనము కాపాడుకొనుటలో వాదికి కష్టమౌనని, ఆయన నివేదించెను.

7. 30-05-2016. నాటి సవాలు చేయబడిన ఉత్తర్వుతో పాటు, సాక్ష్య పత్రములను, నేను పరిశీలించినాను. ఇరుపక్షముల వైపు గుర్తించబడిన సాక్ష్య పత్రములను వర్ణించుటతో పాటుగా ఇరు పార్టీల యొక్క పత్రములు మరియు ప్రతి ప్రమాణ పత్రములో తీసుకొనబడిన వాద ప్రతివాదములను, పేరా 10 వరకు విచారణ కోర్టు రికార్డు చేసినది. మరియు పేరాలు 11 మరియు 12లలో నివేదికలు రికార్డు చేయబడినవి. అప్పీలుదారుని న్యాయవాది సరిగానే ప్రత్యేకించి పేర్కొన్నట్లుగా ఇరు పార్టీల తరపున ప్రదర్శించబడిన సాక్ష్య పత్రములకు సంబంధించి మొదటి దృష్టిలోనే వ్యాజ్యము మరియు అనుమతి యొక్క సమతూల్యతల గురించి వివరంగా, ఏదీ చర్చించబడ లేదు.వాదుల పక్షమున (24) సాక్ష్య పత్రములు మరియు అప్పీలుదారుల వైపు (15) సాక్ష్య పత్రములు గుర్తింపబడినప్పటికీ, విద్యావంతులైన న్యాయాధికారి వ్యాజ్యమును అతి రహస్యంగా వ్యవహరించెను.ఇరు

కక్షిదారులు , వివాదాస్పద ఆస్తి యొక్క స్వాధీనతను క్లెయిమ్ చేస్తున్నప్పుడు, కక్షిదారుల తరపున దాఖలైన ప్రమాణ పత్రములు మరియు సాక్ష్య పత్రములు, ఆధారముగా దావా తేదీన ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉన్నది మరియు స్వాధీనములో కల్గియుండుటకు చట్ట పూర్వకమైన హక్కు ఎవరికున్నదనునది కూడా, విచారణ కోర్టు నుండి నిర్ణయించుట కోరబడుతున్నది.అదే పద్ధతిలో, మొదటి దృష్టిలోనే వ్యాజ్యము మరియు అనుకూలత యొక్క సమతూల్యతలకు సంబంధించి ఒక నివేదికను నమోదు చేయుట , విచారణ కోర్టు నుండి ఆశించబడినది.కానీ, సవాలు చేయబడిన ఉత్తర్వును పరిశీలించిన దానిని బట్టి, మొదటి దృష్టిలోనే వ్యాజ్యము మరియు అనుకూలత యొక్క సమతూల్యత వాది పక్షమున ఉన్నట్లుగా, వాది ద్వారా ఈ రెండు ఉండవల్సిన అంశములు నెరవేర్చబడినవో , విస్తృతముగా వివరించకుండా, విచారణ కోర్టు నివేదికను రికార్డు చేసెను.

సాక్ష్యములు పరిశోధించిన మీదట, సవాలు చేయబడిన ఉత్తర్వు నిలువ జాలదు మరియు వాదనలను మరియు సాక్ష్య పత్రములను సంబంధించి ఇరు కక్షిదారుల వాదములను తాజాగా పరీక్షించుటకు మరియు మొదటి దృష్టిలోనే వ్యాజ్యము మరియు అనుకూలత యొక్క సమతూల్యతకు సంబంధించి, అప్పుడు నివేదికను రికార్డు చేయవలెనని విచారణ కోర్టును ఆదేశించుచూ, వ్యాజ్యము త్రిప్పి వెనుకకు పంపుటకు ఇది సరియైన కేసు అను ఆలోచనతో కూడిన అభిప్రాయములో నేనున్నాను .

8. ఈ కారణముల రీత్యా, అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది మరియు 30–

05-2016 నాటి ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు, ఈ ఉత్తర్వులో చేయబడిన ఏపరిశీలనలతో ప్రభావితం కాకుండా, ఉత్తర్వు అందిన తేదీ నుండి 30 రోజుల కాలంలోపుగా పరిష్కరించవలెనను ఆదేశములో వ్యాజ్యము, విచారణ కోర్టుకు త్రిప్పి వెనుకకు పంపబడినది.

9. ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి ముగించబడినవి.
ఖర్చులు లేవు.

____________________
ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

12 జూలై, 2016.